
సాక్షి పల్నాడు

ఆదివారం । 19 । నవంబర్ । 2023



సబ్‌జైలు పరిశీలన

తెనాలిరూరల్: తెనాలి సబ్‌జైలును రెండో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ జె. శ్రీసీత శనివారం పరిశీలించారు. జైలు ఆవరణను పరిశీలించి ఖైదీల వసతుల గురించి ఆరాతీశారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్(దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2423 క్యూసెక్కులు విడుదల చేశారు.



దుర్గమ్మ సేవలో విద్యావతి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి వి.విద్యావతి శనివారం ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

మల్లేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి



పెదకాకాని: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణారావు దంపతులు శనివారం దేవస్థానానికి విచ్చేశారు. అధికారులు, పాలకమండలి చైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణ, మేళ తాళాలతో హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలికారు. న్యాయమూర్తి దంపతులు భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు.

పీజీఎస్ సర్టిఫికేషన్‌పై అవగాహన



తెనాలి: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పీజీఎస్ ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ తీసుకోవటం వల్ల బహుళ ప్రయోజనాలు ఉంటాయని సుస్థిర వ్యవసాయ కేంద్రం(సీఎస్ఏ) రాష్ట్ర కో-ఆర్డినేటర్ లక్ష్మి కన్నెగంటి అన్నారు. కొల్లిపర మండంలోని దావులూరు, అత్తోట, తూములూరు, చక్రాయపాలెం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పంట భూములను శనివారం ఆమె సందర్శించారు. సేంద్రియ ధ్రువీకరణ విధానం, పీజీఎస్ ఇండియా ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందటానికి తీసుకోవలసిన చర్యలను గురించి రైతులకు వివరించారు. తగిన సలహాలు, సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయ విభాగం మార్కెటింగ్ అండ్ సర్టిఫికేషన్ ఎస్ఎఫ్ఏ సుమ, జిల్లా అగ్రి అడ్వయిజర్ బోర్డు మెంటర్ జి.శ్రీధర్, సిబ్బంది నాగజ్యోతి, పరిశుద్ధకుమారి, సత్యానారాయణ పాల్గొన్నారు.

వృద్ధుడి దారుణ హత్య

గొంతు కోసి పరారైన గుర్తుతెలియని వ్యక్తులు



గురజాల: వృద్ధుడి గొంతు కోసి హత్య చేసిన సంఘటన మండలంలోని కొత్తఅంబాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పత్తి రామారావు (73)ను గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలో గొంతు కోసి హత్య చేశారు. మృతుడి భార్య హైదరాబాద్‌లో ఉంటుండగా, ఇద్దరు సంతానం అమెరికాలో నివాసం ఉంటున్నట్లు సమాచారం. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని డీఎస్పీ పల్లపురాజు, సీఐ బాలకృష్ణ, ఎస్ఐలు అశోక్, బి.అనంత కృష్ణలు పరిశీలించారు. డీఎస్పీ పల్లపురాజు మాట్లాడుతూ హత్య ఎవరూ చేశారు.. కారణాలు ఏమిటి అన్న విషయాలను విచారించనున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం రామారావు మృతదేహాన్ని గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు.

రేపు కుల గణనపై ప్రాంతీయ సదస్సు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈనెల 20వ తేదీన విజయవాడలో కుల గణన - 2023 పై ప్రాంతీయ సదస్సు జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. సదస్సు ఏర్పాట్లపై కలెక్టర్ శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్టెల్లా కళాశాల సమీపంలోని మెట్రోపాలిటన్ హోటల్‌లో ప్రాంతీయ సదస్సు జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాతోపాటు కృష్ణా, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు హాజరవుతారన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో రికార్డు

- ఆయుష్మాన్‌భవ పథకం ద్వారా రూ.5లక్షల వరకు మెరుగైన వైద్యసేవలు
- దేశంలో ఎక్కడైనా కార్డు ద్వారా ఉచిత వైద్యం
- అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం
- గ్రామాల్లో వలంటీర్ల ద్వారా చురుగ్గా ఈకేవైసీ నమోదు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 4,96,081 మంది ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడింగ్

అర్హులైన ప్రతి ఒక్కరికీ హెల్త్ ఐడీ కార్డులు



ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడీకార్డుల కోసం వలంటీర్ ఈ-కేవైసీ చేస్తున్న దృశ్యం

యడ్లపాడు: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ,, ఫ్యామిలీ డాక్టర్, 104 కాల్ సెంటర్, 108 అంబులెన్స్, విలేజ్/అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం, వైద్యాధికారులు, సిబ్బంది నియామకాలు, ఆధునిక వసతులు, కొత్త వైద్యశాలల ఏర్పాటు.. ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఆయా కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని నేతృత్వం వహిస్తున్నారు. వైద్యరంగంలో తీసుకువచ్చిన నూతన విధానాలు పేదల ఆరోగ్యానికి ఊపిరి పోస్తున్నాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం మాదిరిగానే కేంద్రం ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో శ్రీకారం చుట్టిన ఈ పథకం అమలుకు రాష్ట్రప్రభుత్వం భాగస్వామ్యం వహిస్తుంది. ఇందుకు ప్రత్యేక హెల్త్ ఐడీ కార్డులను పంపిణీ చేస్తోంది. 2011లో నిర్వహించిన సామాజిక ఆర్థిక కులగణన(సెక్) డేటా ప్రకారం ఆయుష్మాన్ కార్డుల లబ్ధిదారులను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆ గణనలో ఉన్న కుటుంబాలకే ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుంది.

దేశంలో ఎక్కడైనా...

దేశంలో ఏ నెట్‌వర్క్ వైద్యశాలలోనైనా సత్వర వైద్యం పొందే విధానం ఈ పథకం ద్వారా అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి జన్‌ఆరోగ్య యోజన, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సంరక్షణ పథకాలను ఈ కార్డుకు వర్తింపజేసి, తద్వారా కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యసేవలు అందించనున్నారు. ఇందుకు ఆరోగ్య సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్య సమస్య ఉన్నవారిని గుర్తించి నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని ఆరోగ్యమిత్రలకు వివరాలు అందించి సత్వర వైద్యసేవలు అందేలా చేస్తారు. పథకానికి అర్హత కలిగిన ప్రతివ్యక్తి ఆరోగ్య వివరాలతో కూడిన ఐడీ కార్డుల పంపిణీకి యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

యాప్ డౌన్‌లోడ్ ఇలా..

స్మార్ట్‌ఫోన్‌లో ప్లేస్టోర్ ఓపెన్ చేసి ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పథకం వర్తించేందుకు సచివాలయాల్లోని ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీ యాప్‌లో సంబంధిత వ్యక్తుల ఆరోగ్య వివరాలు నమోదు చేస్తారు. ఆ తర్వాత 14 అంకెలతో కూడిన హెల్త్ కార్డు జారీ అవుతుంది. అందులో ఆధార్‌నంబర్‌తో లాగిన్ అయితే వారి కుటుంబ సభ్యుల వివరాలు, సమీపంలో ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రుల సమాచారం కనిపిస్తాయి. ప్రతిఒక్కరూ ఈ యాప్ తప్పక తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇప్పటికే గుంటూరు జిల్లాలో 1,60,190 మంది, బాపట్ల జిల్లా 1,82,654 మంది, పల్నాడు జిల్లాలో1,53,237 మంది ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకున్నారు.

జిల్లా	కుటుంబాలు	కుటుంబంలో సభ్యులు	ఈకేవైసీ నమోదైనవి	ఈకేవైసీ చేయనివి	పూర్తయిన శాతం
గుంటూరు	3,00,877	9,90,184	6,69,881	239303	73.68
బాపట్ల	2,25,926	6,52,131	4,49,020	2,03,111	68.85
పల్నాడు	3,13,573	9,90,997	6,33,241	357756	63.90

కార్డు ప్రయోజనాలు ఇవీ..

- అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ఐడీకార్డులు
- కుటుంబంలోని సభ్యులందరికీ వేర్వేరుగా కార్డులు మంజూరు
- ఒక్కో కార్డుకు ఏడాదిలో రూ.5 లక్షల వరకు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం
- కార్డులో బ్లడ్‌గ్రూపు, దీర్ఘకాలిక వ్యాధులు, గతంలో చేసిన శస్త్ర చికిత్సల వివరాలు నమోదు
- అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు ఆలస్యం లేకుండా చికిత్స అందించే అవకాశం
- అలాగే ప్రమాదాల సమయంలో అదేగ్రూపు రక్తం అందించే వీలు
- ప్రత్యేక వైద్యశిబిరాల్లో వైద్య నిపుణులతో ఉచిత ఆరోగ్య పరీక్షలు

పేదలకు వరం...



పేదలకు ఆరోగ్య భరసా కలిగించే పథకం ఇది. పథకం కింద ఇచ్చే ఐడీ కార్డుతో దేశంలో ఎక్కడైనా వైద్య సేవలు పొందవచ్చు. ఈకేవైసీల ప్రక్రియ ముగిసిన వెంటనే వలంటీర్లు ఇళ్లకు వచ్చి హెల్త్ ఐడీలు పంపిణీ చేస్తారు. నిజంగా ఇదిపేదలకు వరం. కాబట్టి తప్పక ప్రజలు ఫోన్లలో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇప్పటికే గుంటూరు జిల్లాలో 160190, బాపట్ల 182654, పల్నాడు 153237 మంది యాప్‌ను డౌన్‌లోడు చేసుకున్నారు.

– డాక్టర్ విజయ్‌ప్రకాష్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్

తప్పులు లేని ఓటరు జాబితాకు సహకరించండి

జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్



బీఎల్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శ్యాంప్రసాద్

అమరావతి: ఓటరు నమోదు ప్రక్రియలో, మార్పులు, చేర్పులు చేయడంలో బీఎల్‌ఓలు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎటువంటి వివాదాలు తావియ్యరాదని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బూత్‌స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎల్‌ఓలందరూ ఇంటింటి సర్వే చేసి తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి సహకరించాలన్నారు. బీఎల్‌ఓలు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఎలాంటి తప్పు జరగకుండా చూడాలన్నారు. ఇంటి నెంబర్లు, పేర్లు, చిరునామాలో తప్పులు ఉంటేవాటిని సరిచేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఒకే ఇంట్లో 10కి మించి ఓట్లు ఉంటే క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో ఉండే బూత్‌స్థాయి అధికారి ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఇదేవిధంగా ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి ఓట్లను తొలగించటం, డబుల్‌ఎంట్రీలను కూడా పరిశీలించి తొలగించాలన్నారు. నియోజకవర్గ ఈఆర్‌ఓ నాగజ్యోతి, తహసీల్దార్ విజయశ్రీలతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

బంగారం చోరీ కేసులో నిందితులకు మూడేళ్ల జైలు

- 17 ఏళ్ల క్రితం నరసరావుపేట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఘటన
- సుదీర్ఘ విచారణ అనంతరం జైలుశిక్ష, జరిమానా విధింపు

నరసరావుపేట: నరసరావుపేట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో రైతులు తనఖా పెట్టి రుణం పొందిన రూ.3.75కోట్ల విలువైన బంగారాన్ని చోరీచేసిన కేసులో నలుగురు నిందితులకు మూడేళ్ల జైలు, ఒక్కొక్కరికి రూ.20వేలు జరిమానా విధిస్తూ మొదటి అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఇన్‌చార్జి న్యాయమూర్తి ఆర్.ఆశీర్వాదం పాల్ శనివారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఈ చోరీ 2006 డిసెంబరు 26వ తేదీన వెలుగులోకి వచ్చింది. డిసెంబరు 23, 24, 25 తేదీలు వరుసగా సెలవులు రావటంతో నిందితులైన పఠాన్ ఖాజాబాబు, పఠాన్ జానీబాషా, షేక్ సుభాని, షేక్ అబ్దుల్ ఖాదర్ అవకాశంగా తీసుకొని గ్యాస్ కట్టర్లతో బ్యాంకు తలుపులు, స్ట్రాంగ్‌రూమ్ తలుపులను కత్తిరించి బంగారం చోరీకి పాల్పడ్డారు. 26వ తేదీన బ్యాంకుకు వచ్చిన సిబ్బంది చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిక్ష పడిన ఖాజాబాబు బ్యాంకులో అప్రైజర్‌గా పనిచేసిన వ్యక్తి కుమారుడు కావటం గమనార్హం. ఈ సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా గుర్తిస్తూ చార్జిషీట్ దాఖలు చేయగా, 2009లో వీరిలో నలుగురిని కేసు నుంచి తొలగించారు. సుమారు 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం నిందితులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్‌ను లక్ష్మీరామ్‌నాయక్ నిర్వహించారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో...

గ్రూప్-1, 2 ఉద్యోగ పరీక్షలపై

ఉచిత అవగాహన సదస్సు

- డిసెంబర్ 2వ తేదీన గుంటూరులో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్-1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

సాక్షి ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్-1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సాక్షిఎడ్యుకేషన్.కామ్ (www. sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులను నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం అందరికీ తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలలత..

ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలలత గారు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్ 1,2 పరీక్షలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 8977625795 ఫోన్ నెంబర్‌కు పేరు, ఫోన్ నెంబర్, జిల్లా వివరాలను వాట్సాప్‌లో పంపగలరు.

అవగాహన సదస్సు తేదీ
డిసెంబర్ 2, 2023(శనివారం)

వేదిక	సమయం
ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ (ఏసీ కాలేజీ), గవర్నమెంట్ ఆసుపత్రి పక్కన, సాంబశివ పేట, మెయిన్ రోడ్, గుంటూరు	ఉదయం 9.30 నుంచి 12.30 వరకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 8977625795

భారీ స్క్రీన్‌పై ప్రపంచ కప్ ఫైనల్ పోరు

గుంటూరు వెస్ట్ (క్రీడలు): వన్‌డే ప్రపంచ కప్ క్రికెట్ పోరును భారీ స్క్రీన్‌పై వీక్షించే అవకాశాన్ని కల్పిస్తున్నామని క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దాసరి రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 1:30 నుంచి మ్యాచ్ ముగిసే వరకు స్థానిక అరండల్‌పేటలోని పిచ్చుకులగుంట క్రీడా మైదానంలో 15 అడుగుల వెడల్పు 10 అడుగుల పొడవు వున్న ఎల్ఈడీ స్క్రీన్‌తోపాటు కూర్చుని వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రవేశం ఉచితమని చెప్పారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.50 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎడమకాలువకు 5,297, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 27,440, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 841.00 అడుగుల వద్ద ఉంది.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో విద్యార్థి మృతి



సత్తెనపల్లి: బ్రెయిన్ స్ట్రోక్‌తో విద్యార్థి మృతి చెందిన ఘటన పట్టణంలో శనివారం జరిగింది. వివరాలు.. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో మూడో వార్డుకు చెందిన ఉపాధ్యాయులు బంక వాసు బాబు, నాగమణి దంపతుల కుమారుడు బంక నిఖిల్ చక్రవర్తి అలియాస్ పండు(27) బీటెక్ పూర్తి చేసి సివిల్స్‌కు సిద్ధం అవుతున్నాడు. ఈ క్రమంలో ఒత్తిడికి గురై నిఖిల్ చక్రవర్తి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృతి చెందాడు. శనివారం అంతిమయాత్ర నిర్వహించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్ #27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, తెనేటి రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. ఫోన్: 0866-2571633, 2571634, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / సాంకేతికంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనం తీసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏముందో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎమ్‌డి దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ ప్రతివాద శేషయ్య & తెలుపని చట్టరీత్యా వారసులు (ఖాతా నెం.లు 05706015004555 & 05706776000113)

1) శ్రీ పి.శేషయ్య, (మరణించినవారు), & తెలుపని చట్టరీత్యా వారసులు, 2) శ్రీ ప్రతివాద రవికుమార్, తండ్రి : శేషయ్య, 3) శ్రీమతి ప్రతివాద కోటేశ్వరమ్మ, భర్త : పి. శేషయ్య, 4) ప్రతివాద భార్గవి, తండ్రి : పి.రవికుమార్, 5) ప్రతివాద రేణుక, తండ్రి : రవికుమార్, బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు, కొత్తపేట - (067010)

క్ర.నెం. 2, 3, 4, 5 ల చిరునామా : డి.నెం.5-17, మెయిన్ రోడ్, ఏటుకూరు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003.

డిమాండ్ నోటీసు తేది : 08-06-2021 ప్రకారం తేది.10-05-2021 నాటికి బకాయి రూ.28,74,195.92 పై (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల నూట తొంభై ఐదు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే) మరియు తేది.11-05-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). సాంకేతికాత్మక స్వాధీనతా తేది: 16-09-2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 07-12-2023, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం: 08-12-2023 ఉ॥ గం॥ 11.00 నుండి సాయంత్రం గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
తేది.11-10-2006 నాటి డాక్యుమెంట్ నెం.14515/2006 ప్రకారం శ్రీ ప్రతివాద శేషయ్య గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, ఏటుకూరు గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.5-17, ఏటుకూరు డి.నెం.112 వద్ద 106.22 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు రెసిడెన్షియల్ భవనము యావదాస్తుకు హద్దులు : తూర్పు : అమ్మకందారునికి చెందిన 6.00 అ.లు వెడల్పు ఉమ్మడి గల్లీ, పడమర : లవుల ఐయ్యమ్మ గారి ఆస్తి, ఉత్తరం : నెం.2 & 3 ల యొక్క కాలా గా అనుకుంటున్న బి-షెడ్యూలు ఆస్తి, దక్షిణం : పంచాయితీ బజారు.	రూ. 27.00 లక్షలు	రూ. 2.70 లక్షలు

2) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ వంశీకృష్ణ ట్రేడర్స్, ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ ప్రత్తిపాటి రంగనాథబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు. (ఖాతా నెం.42380087000001492 & 423800IL00000314)

డి.నెం.2ఏ/ఎస్, వైష్ణవి నగర్, 4వ లేన్, యస్.వి.యన్. కాలనీ ఎక్స్‌టెన్షన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. బ్రాంచ్ ఆఫీస్ : అరండల్‌పేట, గుంటూరు (423800)

డిమాండ్ నోటీసు తేది : 10-05-2021 ప్రకారం తేది.31-03-2021 నాటికి బకాయి రూ.72,73,657.40 పై. (అక్షరాల డెబ్బై రెండు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయల నలభై పైసలు మాత్రమే) మరియు తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ ప్రత్తిపాటి రంగనాథబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు, (ఖాతా నెం.423800NC00001632)

డి.నెం.2ఏ8/ఎస్, సమీపం డి.నెం.1-33-61 దగ్గర, 2వ లైన్, నేతాజీనగర్, యస్.వి.యన్.కాలనీ ఎక్స్‌టెన్షన్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522124. బ్రాంచ్ ఆఫీస్ : అరండల్‌పేట, గుంటూరు (423800)

డిమాండ్ నోటీసు తేది : 28-04-2021 ప్రకారం తేది.31-03-2021 నాటికి బకాయి రూ.13,83,804/- (అక్షరాల పదమూడు లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). సాంకేతికాత్మక స్వాధీనతా తేది : 16.02.2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 07.12.2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం 08-12-2023 ఉ॥ గం॥ 11.00 నుండి సాయంత్రం గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
డాక్యుమెంట్ నెం.2719/2013, తేది.06-12-2013 ప్రకారం ప్రత్తిపాటి రంగనాథబాబు గారికి చెందిన ఆస్తి : ఐటమ్ నెం.1 : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం, ద్రోణాదుల గ్రామం & పంచాయితీ, డోర్ నెం.1-162 వద్ద ఎ.7.39 సెంట్లలో డి.నెం.403 లోని 25.33 చ.గ.లు లేదా 21.277 చ.మీ.లు విస్తీర్ణం గల భూమి అందు గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లలో గల ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్తి శ్రీ ప్రత్తిపాటి రంగనాథబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్రత్తిపాటి నాగేశ్వర రావు గారి ఇల్లు - 24", దక్షిణం : ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు గారి ఇల్లు - 9"-12", ఉత్తరం : పంచాయితీ రోడ్డు -9.1/2", పడమర : ప్రత్తిపాటి పూర్ణచంద్రరావు గారికి చెందిన బి షెడ్యూలు ఆస్తి - 24". ఐటమ్ నెం.2 : ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, మార్టూరు మండలం, ద్రోణాదుల గ్రామం & పంచాయితీ వద్ద, ఎ.7.39 సెంట్లలో డి.నెం.403 లోని 181.50 చ.గ.లు లేదా 152.46 చ.మీ.లు విస్తీర్ణం గల భూమి యావదాస్తి శ్రీ ప్రత్తిపాటి రంగనాథబాబు, తండ్రి: వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు: తూర్పు : గల్లీ బజారు, పడమర: ప్రత్తిపాటి పూర్ణచంద్రరావు గారికి చెందిన బి షెడ్యూలు ఆస్తి, దక్షిణం: పుసుపులేటి విజయ గారి ఇల్లు, ఉత్తరం: ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, తండ్రి : సుబ్బయ్య గారి ఆస్తి.	రూ. 14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
ప్రత్తిపాటి రంగనాథబాబు గారికి చెందిన ఆస్తి : గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కొరిటిపాడు సబ్ జిల్లా, కొరిటిపాడు గ్రామము, డి.నెం.258/3ఎ లోని ఎ.3.11 సెంట్లలో ఎ.0.49 సెంట్లు విస్తీర్ణంలో 263.22 చ.గ.లు విస్తీర్ణం ఉత్తరం భాగం 131.61 చ.గ.లు విస్తీర్ణం గల భూమి యావదాస్తి శ్రీ ప్రత్తిపాటి రంగనాథబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 33' అడుగుల వెడల్పు రోడ్డు-18'3", దక్షిణం : అమ్మకందారు మిగిలిన స్థలము - 65", పడమర : చిత్తరాజా విజయలక్ష్మి గారి స్థలము - 18'3", ఉత్తరం : నిమ్మగడ్డ రామణ్ణ గారి ఆస్తి - 65".	రూ. 46.00 లక్షలు	రూ. 4.50 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలకు అనుసరించి దిగువ కొరకు తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి పట్టికల షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం చెప్పవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.08-12-2023, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/, www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం : విజయవాడ, తేది : 16-11-2023 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

రీ సర్వే వేగవంతం చేయండి

సత్తెనపల్లి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ శనివారం సందర్శించారు. సత్తెనపల్లి మండలంలో రీ సర్వే ఏవిధంగా చేస్తున్నారో స్వయంగా పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో జీరో డోర్ నెంబర్ల క్లైమ్స్, 10 కన్నా ఎక్కువ ఓటర్ల గల డోర్ నెంబర్లపై పెండింగ్ క్లయిమ్స్, ఓటర్ జాబితా ప్యూరిఫికేషన్, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్.రాజకుమారి, తహసీల్దార్ ఎ.సురేష్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో రీ సర్వే వివరాలు పరిశీలిస్తున్న జేసీ శ్యాంప్రసాద్

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవన్‌కు శంకుస్థాపన

నరసరావుపేట: స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించనున్న పల్నాడు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవన్‌కు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం భూమిపూజ నిర్వహించారు. తొలుత దీనికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తన జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, డీఆర్వో కె.వినాయకం, నరసరావుపేట, సత్తెనపల్లి ఆర్డీఓలు ఎం.శేషిరెడ్డి, బి.లక్ష్మీనాగరాజకుమారి, తహసీల్దార్ ఆర్‌వీ రమణానాయక్, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జి.రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ

నకరికల్లు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన సంస్థ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్స్ ఆధ్వర్యంలో హాస్టల్‌తో కూడిన ఉచిత శిక్షణనిచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జేఆర్‌పీ శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018 నుంచి 2023 వరకు ఉపాధిహామీ పథకంలో 100 పనిరోజులు పూర్తిచేసుకున్న కుటుంబంలోని పిల్లలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 3 నుంచి నాలుగు నెలలపాటు భోజనం, హాస్టల్‌తోపాటు ఉచితంగా శిక్షణనిచ్చి ప్రైవేటు, మల్టీనేషనల్ కంపెనీల్లో 100శాతం ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. వేతనం రూ.15వేల నుంచి రూ.25వేల వరకు ఉంటుందని, నిబంధనల ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉంటుందన్నారు. శిక్షణాకాలంలో 90శాతం హాజరు ఉన్నవారికి రోజుకు రూ.272 చొప్పున మూడునెలలైతే రూ.24,480, నాలుగు నెలలైతే రూ.32,640 స్టైఫండ్ రూపంలో అభ్యర్థుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి పదో తరగతి ఉత్తీర్ణత, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటీఐలలో పాస్ లేదా ఫెయిల్ అయి జాబ్‌కార్డు కలిగిన యువతీయువకులకు శిక్షణ ఇస్తామన్నారు. సేల్స్ సూపర్‌వైజర్, డీటీపీ ఆపరేటర్ కోర్సులతోపాటు కంప్యూటర్ కోర్సు, కంప్యూటర్ టైపింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ అదనంగా నేర్పిస్తామన్నారు. ఆసక్తి గలవారు 9908482907 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

రైళ్లలో డీఆర్‌ఎం తనిఖీలు

లక్ష్మీపురం: సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని పలు రైళ్లను తనిఖీ చేసినట్లు గుంటూరు రైల్వే డివిజన్ డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ అన్నారు. శనివారం గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పల్నాడు, ఫలుక్‌నామా, గరిబ్‌రథ్, మాచర్ల రైళ్లను గుంటూరు రైల్వే స్టేషన్‌లో గుంటూరు డివిజన్ డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ, ఏడీఆర్‌ఎం సైమాన్, డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ హరప్రసాద్ స్వయంగా తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీలు ప్రధానంగా గత కొద్ది రోజులుగా దీపావళి పండుగను పురస్కరించుకుని పేలుడు పదార్థాలను రైళ్లలో సరఫరా చేస్తున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈనెల 30వ తేదీ వరకు ఈ తనిఖీలు కొనసాగించడం జరుగుతుందన్నారు. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని నవంబర్ మొదటి తేదీ నుంచి ఇప్పటి వరకు సుమారు 800 రైళ్లను తనిఖీ చేసి రెండు కేసులు బనాయించడం జరిగిందన్నారు. అందులో దీపావళి మందులు, మరొకరు రైలులో పొగతాగుతున్నందున పొగాకు చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. అనంతరం తనిఖీలలో గుంటూరు రైల్వే స్టేషన్‌లో వెయింటింగ్ ఏసీ ప్రిపెయిడ్ వెయింటింగ్ హాల్, క్లాక్ రూం, పార్శిల్ ఆఫీసు, తనిఖీలు చేశారు. తనిఖీలలో ఆర్పీఎఫ్, జీఆర్పీ సీఐలు గంగా వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

పురుగు మందులు స్వాధీనం

సత్తెనపల్లి: ఇతర రాష్ట్రాల నుంచి అనధికారికంగా పురుగు మందులు తీసుకొస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్ రెడ్డి నేతృత్వంలో సత్తెనపల్లి మండలం కంటెపూడి వద్ద రూ.3.20 లక్షల విలువ చేసే పురుగు మందులను సీజ్ చేశారు. వివరాలు.. బేయర్, ఎఫ్ఎంసీ కంపెనీలకు చెందిన పురుగు మందులు ఇతర రాష్ట్రాల నుంచి అనధికారికంగా తీసుకు వస్తున్నారని కంపెనీ ప్రతినిధులు ఫిర్యాదు మేరకు వ్యవసాయ శాఖ అధికారులు నిఘా ఏర్పాటు చేశారు. గుంటూరు నుంచి సత్తెనపల్లి వస్తున్న అనధికారిక పురుగు మందుల ఆటోను సత్తెనపల్లి మండలం కంటెపూడిలో తనిఖీ చేశారు. బేయర్ కంపెనీకి చెందిన లాడిస్(టెంబోట్రిన్) 80 డబ్బాలు, విలువ రూ.94, 230, ఎఫ్ఎంసీ కంపెనీ వారి మార్షల్ (కార్ బోసల్ఫన్) 230 లీటర్లు, విలువ రూ.2,26,279. మొత్తం రెండు కంపెనీలకు చెందిన 239 లీటర్ల పురుగు మందులకు గాను వాటి విలువ రూ.3,20,509 సీజ్ చేసి నాణ్యత పరీక్షలు నిమిత్తం ఒక్కొక్క బ్యాచ్ నుంచి ఒక శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పంపామన్నారు.



స్వాధీనం చేసుకున్న ఎరువులతో ఏడీఏ శ్రీధర్ రెడ్డి

यूनियन बैंक Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం - నర్సరావుపేట, డి.నెం.9-9-55, 1వ అంతస్తు, విద్యా టవర్స్, ఏంజిల్ టాకీస్ దగ్గర, బ్యాంక్ వీధి, అరండల్‌పేట, నర్సరావుపేట-522601. సెల్: 9396216293.

లీజుకు ఆవరణ కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సరావుపేట ప్రాంతీయ కార్యాలయం వారు గ్రౌండ్ ఫ్లోర్, ప్రధాన రహదారికి ఎదురుగా మరియు తగినంత పార్కింగ్‌తో ఈ దిగువ వివరించిన శాఖల కొరకు కార్పెట్ ఏరియా కలిగిన వాణిజ్య ప్రాంగణం లీజుకు కావలెను. క్రింద పేర్కొన్న విధంగా ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు ఉండాలి.

సం.	ప్రాంతం	బ్రాంచ్ పేరు	కావలసిన కార్పెట్ ఏరియా
01	పెదపులివర్రు	పెదపులివర్రు	1200 ± 10% sft
02	నర్సారావుపేట పల్నాడు బస్ స్టాండ్ ఏరియా	పల్నాడు రోడ్డు శాఖ	1700 ± 10% sft
03	ఖురుగుబండ	ఖురుగుబండ	1200 ± 10% sft
04	కొండవీడు	కొండవీడు	1200 ± 10% sft
05	కుంచనపల్లి	కుంచనపల్లి	1200 ± 10% sft

స్పష్టమైన యాజమాన్యాన్ని కలిగియున్న భవనవిక్రేతలు లేదా యజమానుల తరుపున చర్చలు జరపడానికి అధికారం కలిగినవారు. నర్సారావుపేట ప్రాంతీయ కార్యాలయం నందు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల నందు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ www.unionbankofindia.co.in or http://tenders.gov.in టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్ బిడ్ నమూనాను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు. టెక్నికల్ బిడ్, ప్రైస్ బిడ్‌లను వేర్వేరు సీల్డ్ కవర్లలో ఉంచి, ఆ కవరు పై భాగంలో .... కొరకు అని రాసి ది. 09-12-2023, సా.గం. 3.30 ని.లలోగా లేదా అంతకు ముందుగానే నర్సారావుపేట ప్రాంతీయ కార్యాలయంలో సమర్పించవలెను. టెక్నికల్ బిడ్‌ను బిడ్డర్లు/వారి ప్రతినిధుల సమక్షంలో ది. 09-12-2023, సా. 5.00 లకు తెరవబడును. ఒక వేళ టెండర్ తెరచుతేది సెలవు దినం అయితే, తదుపరి పనిదినములలో టెక్నికల్ బిడ్ తెరవబడుతుంది. దయచేసి బ్రోకర్లు లేదా మధ్యవర్తులు వద్దు. ఏ విధమైన కారణము చూపకుండానే బిడ్స్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకుకు హక్కు కలదు.

సం/- రీజనల్ హెడ్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్ స్త్రీ/పు లకు కారు డ్రైవింగ్ స్త్రీలకు, టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ☏ 9297309612, 9347807270

EDUCATION

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/8, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

TUITIONS

■ Inter Tuitions Maths/ Physics/ Chemistry Regular/ Supplementary Aditya Competitions 2/1, Brodipet. Cont: 9849003166

SPOKEN ENLGISH

■ ఇంగ్లీష్ 60రోజులలో 60గంటలో ఆఫ్/ఆన్‌లైన్ క్లాసులు వాట్సప్ ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజుల ఫ్రీ క్లాసులకు రండి. ప్రామాణిక 10/4 అరండల్‌పేట,మాలకొండయ్యకాలనీ,Gnt ☏ 9440539029

REAL ESTATE

■ గుంటూరు ACME స్కూల్ దగ్గర 122 చ.గ.ల ఫుల్‌ఫినిష్డ్ ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకమునకు కలవు. లోను సదుపాయం కలదు. 7396704509, 7989688751

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

FLAT FOR SALE

■ Flat For Sale Tadepalli V.R APTS 3BHK, Plinth 1293 SFT, Parking 80 SFT 5TH Floor ,Cont ✆ 98662 57391

■ 2 BHK, 3 BHK అపార్ట్‌మెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879

■ Guntur SVN colony 4th Line (post office road) North facing Premium 3BHK newly constructed apartment for Sale. 2650 Sft. Per floor 1 apartment. Full furnished. Contact 7989318133.

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు భగత్ సింగ్ బొమ్మ దగ్గర రెడీ టూ ఆక్యుపై 3BHK, 2400SFT, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9490980449

■ కొత్తగా నిర్మించబడిన డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. 2400 Sft. ఫస్ట్ ఫ్లోర్, కార్ పార్కింగ్ కలదు. కార్తికేయ రెసిడెన్సీ సెకండ్ లైన్, LIC కాలనీ, స్తంభాల గరువు, గుంటూరు. ఫోన్: 73826 58479, 81064 79204

GODOWN FOR SALE

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ సమీపంలో ఆదిత్య నగర్ 1వలైనులో అద్దె వచ్చు గోడౌన్ అమ్మకానికి కలదు: 30 అడుగుల సిమెంట్‌రోడ్, 30x65=216 చదరపు గజాలు ☏ 9951490447

HOUSE FOR SALE

■ గుంటూరు సంపత్‌నగర్ ఎక్స్‌టెన్షన్ కొబ్బరి తోటలో 110చ॥గ॥ బిల్డింగ్ అమ్మకానికి కలదు. నెలకు 15000/- అద్దె వస్తుంది. సంప్రదించండి. ఫోన్ : 9704198787

■ మల్లంపేట్ గ్రా॥దుండిగల్ మం॥ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 2380 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అవిభక్తస్థలవాటాతో-3 BHK ఫ్లాట్- ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం॥ 7989823178, 9440201771

LAND FOR SALE

■ గుంటూరు పట్టాభిపురం దగ్గర సీతమ్మకాలనీ 5వలైనులో (Opp)జాయిన్‌మేరి హైస్కూల్, 285 గ॥లలో వెస్ట్‌ఫేసింగ్ గల దాబాఇల్లు అమ్మకమునకు కలదు ☏ 8247792883, 7381674714

పొలం అమ్మబడును

■ పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం కొత్తలూరు గ్రామంలో రోడ్ అనుకొని ఉన్న ఎకరం 5సెంట్లు (1.5సెంట్లు) పొలం మరియు 44సెంట్లు పొలం అమ్మకమునకు కలదు ☏ 7658889197

OLD BUILDING

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పడగొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ గుంటూరు నల్లపాడు నీళ్ళబావి దగ్గర తూర్పు ఫేసింగ్ గల 301 చ॥గ॥ ప్లాట్లు అమ్మకమునకు కలవు ☏ 7093885137

■ 157 గజముల కమర్షియల్ స్థలము అమ్మకానికి కలదు. హాస్పిటల్స్, ల్యాబ్స్ & గెస్ట్‌రూమ్స్‌కు అనుకూలం. గుంటూరివారితోట 5వ లైను. 7799998828, 9704269595

■ గుంటూరు, ఏటుకూరు, బుడంపాడు గుంటూరులో CRDA అప్రూవల్ లే అవుట్‌లో ఇండిపెండెంట్ హౌసెస్ / ఫ్లాట్స్, నరసరావుపేటలో DTCP అప్రూవల్ ప్లాట్స్ కలవు. 8464927728

■ గుంటూరు, విజయవాడ మహానగరాలలో అత్యంత అధునాతన నివాసయోగ్యమైన విల్లా, డ్యూప్లెక్స్ హౌసెస్ ఓపెన్ ప్లాట్లు అతితక్కువ ధరలో లోను సౌకర్యంతో కలవు. ప్రత్యేక ఆఫర్ కోసం సంప్ర: 74161 61625

■ గుంటూరు బస్టాండ్‌కి 6.8.మీ బుడంపాడు రోడ్ ప్రక్కనే 15 ఎకరాలలో పూర్తి డెవలప్ వెంచర్ నందు 165చ.గ ప్లాట్లు చ.గజం రూ.8500/- మాత్రమే. 8317528192

■ స్మార్ట్ సిటీ విశాఖపట్నం : భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో VMRDA అప్రూవల్ లే అవుట్స్‌లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 86397 65271

SITE FOR SALE

■ గుంటూరు సిటీ, నెహ్రూనగర్ 2వలైను, 1వ అడ్డరోడ్డు, డోర్‌నెం. 8-9-46 నందు గల చ॥గ॥ 225-8/9లు ఇంటి స్థలం అమ్మకమునకు కలదు ☏ 7569527117

TO-LET

■ తెనాలి ఐతానగర్ ఎర్రబడి ప్రక్కసందులో 2BHK అన్ని వసతులు కలిగిన ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు ఇవ్వబడును ☏ 98493 43837

■ గుంటూరు స్తంభాలగరువు చౌదరిపేటలో 3 అంతస్తుల బిల్డింగ్‌లో 1St ఫ్లోర్,2nd ఫ్లోర్ పెంట్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. కారు పార్కింగ్ కలదు. ఫోన్ : 9704198787

■ గుంటూరు, లక్ష్మీపురం మెయిన్‌రోడ్, చంద్రమౌళి నగర్ 3/1 నందు 3 అంతస్తులు గల కమర్షియల్ ప్రాపర్టీ హాస్పిటల్స్, జిమ్, విద్యాసంస్థలు, రెస్టారెంట్స్, గెస్ట్‌హౌస్, స్పాసెంటర్స్ కు అద్దెకు కలదు. రెంట్: 1,50,000/- ✆ 8465901139

TO-LET COMMERCIAL

■ గుంటూరు, బ్రాడీపేట 4/7వ లైన్, SOCH షాప్ పైన 1st ఫ్లోర్ మరియు 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1280 Sft) సెల్లార్, మున్సిపల్ వాటర్ వసతితో అద్దెకు కలదు. 9177970111

SERVICES

ASTROLOGY

■ 41 సం॥ అనుభవంతో జ్యోతిష - వాస్తు సలహాలకు సంప్ర: A.ఉమామహేశ్వరరావు B.Sc., వాస్తు సామ్రాట్, దైవజ్ఞ రత్న, వాస్తు సింహ 9848088555 Youtube: umajee videos

BUSINESS OFFER

■ తక్కువ పెట్టుబడితో మీ ఇంటి వద్దనే ఉండి అగర్‌బత్తి ప్యాకింగ్ చేయగల లేడీస్ కావలెను. జీతం॥ 3000-15,000వరకు. సంప్ర॥ 8977472018, 8977482018

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, L.V.R క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

CHANGE OF NAME

■ I, SANJUKTA SAHOO (Old Name), W/o SAHOO SUNIL KUMAR, R/o. D.No.3-3-4, Chandramoli swar Agraharam, 2nd Lane, Guntur-6. I, have changed my name to SANJUKTHA SAHOO. Hereafter my name is known as SANJUKTHA SAHOO

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338

HOME CARE SERVICES

■ అన్నపూర్ణ హోమ్ కేర్ : వంట/ఇంటి పని, పిల్లలను వృద్ధులను, పేషెంట్ లను 24 గం. చూసుకోవడానికి నమ్మకమైన పని వారిని మీ ఇంటి వద్దకే పంపగలము ✆ 9948164393

■ సిరి హోమ్ కేర్ సర్వీస్ ఆంధ్ర/తెలంగాణ/ రాయలసీమ లలో 24 గం.లు వృద్ధులకు , పేషంట్ల సేవకు, ఇంటి/వంటపని,బేబీ కేర్ కొరకు M/F మీ ఇంటికి పంపగలము. ✆ 8019 445 464, 8014 166 828

WANTED

■ కృష్ణసాయిక్లాత్‌శారీస్ నందు వర్క్ చేయుటకు అనుభవం కల్గిన సేల్స్‌మెన్స్, హెల్పర్స్ స్త్రీ/పురుషులు కావలెను.సంప్ర॥ 4/1 అశోక్‌నగర్, గుంటూరు ☏ 9885513844, 9652161223

■ Wanted male and female marketing executives to work in a reputed constructions company in Guntur. Qul : Any degree with computer skills & good english ☏ 8885499966

■ ప్రముఖ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు బిల్లింగ్ అనుభవం కంప్యూటర్ ఆపరేటర్స్,బీ.ఫార్మసీ/ డి.ఫార్మసిస్ట్, లేడీ నర్సింగ్ స్టాఫ్ (స్త్రీ/పురుషులు) హౌస్‌కీపింగ్ సెక్యూరిటీగార్డ్స్ కావలెను ☏ 9030213882,6302848852

■ గుంటూరు అరండల్‌పేటలోని ప్రముఖ ఆఫీస్ నందు డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు కంప్యూటర్ నందు అనుభవం గల (M) అభ్యర్థులు కావలెను ☏ 8639621599

■ గుంటూరు జిల్లా, తెనాలి మండలంలో గల మల్లి కారంపొడి కంపెనీకి సంబంధించి మసాల కారం, పల్లీకారం, పసుపులను మార్కెటింగ్ చేయుటకు డీలర్స్ కావలెను. ✆ 8142745407

■ తెనాలిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (Male) ల్యాబ్ టెక్నీషియన్ (Male) నర్సింగ్‌స్టాఫ్, ఫార్మసిస్ట్ కావలెను. ✆ 08644-355801, 9666354489

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736828

■ గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు టాలీ తెలిసిన జూనియర్ అకౌంటెంట్ కావలెను. సంప్ర: 81211 42332. Email: abduljabbaraca@gmail.com

■ గుంటూరులో ప్రముఖ కాఫీ కంపెనీలో పనిచేయుటకు మహిళ ప్రమోటర్స్ కావలెను, జీతం: 15000, రోజుకు 8 గంటలు, 5.30 AM - 9 AM వరకు, 4 PM-8PM. సంప్ర: 6301119450

■ గుంటూరులోని ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు Tally నందు అనుభవం కలిగిన వారు, 10th క్లాస్ చదివిన గుమస్తా మరియు బ్యాడ్జీ లైసెన్స్ కలిగిన ఆప్పీ ఆటోడ్రైవర్, ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. 8142842888, 8712346578

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతారీజెన్సీ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ ఇన్‌ఛార్జ్, నాన్‌వెజ్ రెస్టారెంట్ వెయిటర్స్, రూమ్ సర్వీస్ వెయిటర్స్, దోసె, ఇడ్లీ, పూరీ మాస్టర్స్, వాష్ ప్యాంట్రీ వెంటనే కావలెను. సంప్ర: హోటల్ గీతారీజెన్సీ, 4/1 అరండల్‌పేట, గుంటూరు. 98663 19730

■ Wanted Male Campus Incharges. Qualification Any Degree Must be Married, Salary upto: 20000/-. Place of work Master Minds College, Guntur. Contact 92487 33344

■ కిరణ్ షోరూమ్ 3/1 అరండల్‌పేట గుంటూరులో గంజి బట్టలు ఇస్త్రీ చేయుటకు అనుభవం కలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 8985668019

■ శ్రీరామ పెయింట్ షాపు నందు పని చేయుటకు హెల్పర్స్ కావలెను. Age: 35 సం॥ల లోపు Ph: 7013845890

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, లిక్కర్ బాయ్స్ కావలెను, రూం+భోజన వసతి కలదు ☏ 9573271161, 8143198968

■ పిడుగురాళ్ళ మరియు వినుకొండలోని ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. 9966108455, 9160782031

■ Office Manager for IT Training & Placement Organisation in Bapatla if you are Organised and Tech-Savvy we want you Cont: 7893891422

■ 100బెడ్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్, భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక, గోరంట్లలో పనిచేయుటకు 18-40సం॥ వయస్సు గల స్త్రీ, పురుషులు కావలెను ☏ 9440870089

■ Wanted Preprimary Mother Teachers, Chemistry, Physics, English, Maths, School Incharges and Vice Principals, PRO vide home tutions ☏ 8885356929

■ PRO, ANM, GNM నర్సులు కావలెను. వాచ్‌మెన్ & ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. కనీస కాల వ్యవధి ఒక సంవత్సరం లేదా మించి పనికి సిద్ధపడిన వారు సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. యశ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భగత్ సింగ్ సెంటర్, కొత్తపేట, గుంటూరు. సం: 9398281363, 9618955448

■ గుంటూరు లోకల్ వారు మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul:10th-డిగ్రీ,Sal:8000-10000+ఇన్సెంటివ్స్,గుంటూరు లోకల్‌వారుమాత్రమే ☏ 8886053117, 8500486125

■ ప్రముఖ MNC కంపెనీలో కన్సల్టెంట్‌గా పని చేయుటకు 10వ తరగతి పాసైన గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు,పార్ట్‌టైమ్ అభ్యర్థులు కావలెను Age:30-65సం ☏ 8848847051,9059150774

■ చెన్నై తలపతి ఫ్యామిలీ రెస్టారెంట్, రైలుపేట, గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్, సూపర్‌వైజర్, క్యాషియర్, టెలికాలర్స్, చెఫ్స్, స్టీవార్డ్స్, కెప్టెన్స్ (Male/Female) కావలెను. జీతం॥15K +అకామిడేషన్. 6366666083, 8074688125

■ ప్రముఖ ఆఫీస్ నందు టెలికాలర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, సెక్యూరిటీగార్డ్స్, హెల్పర్స్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం:15-25వేలు. అర్హత: 7th-డిగ్రీ ☏ 9491607658, 9440817759

■ కావలెను : 4 వీలర్ డ్రైవింగ్ లైసెన్సు & డ్రైవింగ్ పట్ల అనుభవం ఉన్న జూనియర్ అడ్వకేట్స్ / అసిస్టెంట్స్ / రిసెప్షనిస్ట్ కావలెను. MSRఅడ్వకేట్,గుంటూరు ☏ 9985308414

■ గుంటూరు సిటీలోని సంజీవి హాస్పిటల్ నందు Duty Doctors, ICU నర్సింగ్‌స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫిజియోథెరపిస్ట్, వంట చేయుటకు భార్య భర్త కావలెను. జీతం+వసతి ☏ 7799977855

■ Wanted Pastors/ Evangelists to work in a Christian organization Salary 25000/-. ✆ 8618178750 / 8639212257

■ Wanted Female Telecallers and Female Office Managers and Office Boy for a Overseas Consultancy in Lakshmipuram Cont: 9052265353

■ గుంటూరు అరండల్‌పేట 6వ లైనులోని మా జ్యూయలరీ షోరూమ్ నందు వర్క్ చేయుటకు ఆకర్షణీయమైన స్త్రీలు కావలెను. ఇంటర్ ఆపైన అనుభవం గలవారికి ప్రాధాన్యత. 8099577773, 0863-2233370

■ S.B.I.లైఫ్ -చీరాల బ్రాంచ్ నందు పనిచేయుటకు డెవలప్‌మెంట్ మేనేజర్లు -06 కావలెను. Q: డిగ్రీ +మార్కెటింగ్ అనుభవం తప్పనిసరి ఆకర్షణీయమైన జీతం కలదు. సం॥ ✆ 98488 52819

■ మా సంస్థకు P/F టైం వర్క్ కొరకు 10 th to MBA అభ్యర్థులు 50 మంది కావలెను గృహిణులు అర్హులే P/T-10K, F/T-22K వర్క్‌ఫ్రంహోమ్ Salma ✆ 77802 55939

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ విలేకర్లు కావలెను. ఆంధ్రాప్రైడ్ దిన పత్రిక & ఛానల్‌కు జిల్లా, డివిజన్ నిర్వాహకు, ప్రతివార్త, క్లిప్పింగ్‌కు పారితోషికం. యాడ్స్ స్టాఫ్.. మంచిజీతం + అక్రిడేషన్. సం॥ ✆ 94919 57882. ధనరాజ్.

■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@gmail.com or contact us at: 79812 72969 91604 42234

■ రామకృష్ణ గ్రూప్, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళల్లో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355

■ ఆంధ్రమగ్స్ సంస్థలో ఈస్ట్ & వెస్ట్ గోదావరిలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ (ఎక్స్-సర్వీస్) కావలెను. 8 గం. డ్యూటీ, వీక్లీ ఆఫ్, జీతం: 20,000/- PF & ESI. ✆ 85818 58667

■ డ్వాక్రా మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులు పెట్టుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి. వీక్లీ పేమెంట్, సబ్సిడీ లోన్స్. 9491993545

■ Wanted Marketing Executive for India's Only Organisation holding 15 Limca & World Records! if you have experience in School Marketing, apply for great career Excellent package MAX Academy - 9940252277 info@maxacademy.org

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్ 9381975219

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.